
2లో.

సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -112 శుక్రవారం 11 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# 42శాతం బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణం
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



**హైదరాబాద్జూలై10(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి

మిగతా 2లో.

### అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే

# కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో

మిగతావి 2లో

### మరోమారు యశోదాలో చేరిన

# కెసిఆర్



**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**మాజీ సీ ఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో

మిగతావి 2లో

# కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

## ఒక్కో కుటుంబానికి 20 లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్




**హైదరాబాద్జూలై10(జర్నలిస్ట్ వార్త):**హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కు టుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇంతమంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

### బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన

# మృతుల సంఖ్య

- మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం
- ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్



**గాంధీనగర్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా

మిగతావి 2లో



# హెచ్‌సీయూలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్



## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**

హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

### ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే

# అర్బన్ నక్సల్ అన్నారు

### - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన



**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటి నుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకో వాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో **మిగతాది 2లో...**

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

## 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై10(జర్నలిస్ట్ వార్త):** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసం**మిగతా2లో...**



## మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు– విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు–ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు– జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా కాంగ్రెస్‌తో పాటు– కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్ను ముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్‌లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

### - 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు– సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు– తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు– సూర్య పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు– వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు– విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు– రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు–, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ– చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ– సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ– సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు– పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):**చ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లి దండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు– తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు– హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్




యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ– పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు– ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ–సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

**● సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు**

**హైదరాబాద్,జూలై10(జర్నలిస్ట్ వార్త):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు



చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు–ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

## స్కూలు బస్సులో మంటలు

**● విద్యార్థులకు తప్పిన ముప్పు**




**సంగారెడ్డి,జూలై10(జర్నలిస్ట్ వార్త):**సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు– సమాచారం.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 11 జులై 2025

# డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల



**నర్సంపేట/జూలై10(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేట లో మే 2025 నెలలో నిర్వహించిన బి. ఏ, బి. కామ్, బి.ఎస్.సి (లైఫ్ సైన్సెస్), బి.ఎస్.సి (ఫిజికల్ సైన్సెస్) రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలఫలితాలు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామ్ చంద్రం,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ రాజేందర్ గురువారం విడుదల చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్. కళాశాల అటానమస్ సెమిస్టర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు కాకతీయ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి అభినందించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు.బి.ఎస్.సి లో 41.74% బి. ఏ లో 51.85% బి. కామ్ లో 39.02% ఓవరాల్ గా 42.62% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు క్యూఆర్ కోడ్ మరియు లింక్ ద్వారా అందుబాటులో కళాశాల వెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. కళాశాల విద్య కమీషనర్ శ్రీమతి ఎ.శ్రీదేవసేన, ఐఏఎస్ కి, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ , అందించిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. ఫలితాల విడుదల ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తో పాటు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీ ఎస్. కమలాకర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజీరు, డా. భద్రు స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు బాదావత్ రాజు ను సత్కరించిన స్వేరోస్



**పర్వతగిరి/జూలై10(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం పెద్దతండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న బాదావత్ రాజు ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ విభాగంలో పీ హెచ్ డి పూర్తి చేసి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పి హెచ్ డి పట్టా అందుకున్న సందర్భంగా గురువారం పెద్ద తండా ప్రాథమిక పాఠశాలలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి గారే జయరాజ్ లు మాట్లాడుతూ బీదరికాన్ని జయించి ఉన్నత విద్యను అభ్యసించి పీ హెచ్ డి పట్టా పొందిన బాదావత్ రాజు గారు ఎందరో యువకులకు ఆదర్శమని అన్నారు. ఒకవైపు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే మరొక వైపు పే బ్యాక్ టు ద సొసైటీ నినాదానికి కట్టుబడి తన వంతుగా సమాజానికి సేవలు అందిస్తూ మరొక వైపు పి హెచ్ డి పూర్తిచేయడం గొప్ప విషయమని అన్నారు. రాజు బహుముఖ ప్రజ్ఞా కలిగిన వ్యక్తి అని అభినందించారు. ఇలాంటి గొప్ప ఉపాధ్యాయుడిచే విద్యా బోధన పొందుతున్న పాఠశాల విద్యార్థులు అదృష్టవంతులని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు బానోత్ రమేష్, వంగాల దినేష్ , దరావత్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి/జులై10(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన ఎనగందుల ఉషారాణి తండ్రి ఎనగందుల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.విషయం తెలుసుకున్న ఉషారాణి తో 1997 -98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రవి,జేరిపోతుల యాకన్న,ఎండీ అఫ్రోజ్, ఎస్ కె రఫీ,ఎండీ ఫేరోజ్,కరుణాకర్ రెడ్డి,శంకర్,ఉపేందర్,శివ రాజ్,పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోనే అధిక లాభాలు..

## -ఉద్యాన అధికారి శ్రావణి



**వేంసూర్/జూలై10(జర్నలిస్టు వార్త):**ఆయిల్ పామ్ తోనే అధిక లాభాలు ఉన్నాయనిఉద్యాన అధికారి శ్రావణి అన్నారు. గురువారంవెంసూర్ మండలం కొత్తూరు గ్రామం లో మండల ఉద్యాన అధికారి శ్రావణి రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయిల్ పామ్ సాగుతోనే అధిక లాభాలు సాధించవచ్చు అని పేర్కొన్నారుమొదటి మూడు సంవత్సరాల పాటు కంది,వేరు శెనగ,కూరగాయ పంటలు,నువ్వులు వంటి పంటలు వేసుకోవచ్చు. ఆయిల్ పామ్ పంటకు ఇబ్బంది కలగకుండా మొక్క చుట్టూ పాదు చేసి వరుసల మధ్యలో అంతర పంటలు చేస్కోవాలి.మొక్క కొమ్మలు నరకటం చెట్టు మొదట్లో కట్టడం వంటివి చేయరాదు. ఎరువులు, నీటి యాజమాన్యం పాటించాలి.ప్రతి ఆరు నెలలకు ఒకసారి బోరాన్ మరియు మెగ్నీషియం మొక్కలకు వేసుకోవాలి.అంతే కాక ఉద్యాన శాఖ తరుపున అందిస్తున్న ఇతర రాయితీలు వినియోగించుకోవాలని ఎంఐడిహెచ్ పథకం కింద కూరగాయలకు ఉన్న రాయితీ వినియోగించుకుని కూరగాయల పంటలు సాగు పెంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి,రైతులు పాల్గొన్నారు

# హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్





**హుజురాబాద్/జూలై10(జర్నలిస్ట్ వార్త):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజురాబాద్ యందు చరిత్ర అధ్యాపకులు వడ్డేపల్లి .సాయిచరణ్ డాక్టరేట్ పొందారు.వివరాల్లోకి వెళితే వడ్డేపల్లి సాయి చరణ్ గత పది సంవత్సరాలుగా హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర బోధన చేస్తున్నారు, చరిత్ర పై గల మక్కువ వల్ల పరిశోధన చేయాలి అనే ఆలోచన అతనిలో ఆత్మవిశ్వాసం కలిగింది, ఈ క్రమంలో కాకతీయ యూనివర్సిటీ లోని ప్రొపెసర్ తాళ్ళపెల్లి.మనోహర్( గైడ్) ఆధ్వర్యంలో మెడికల్, హెల్త్ సర్వీసెస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1853 టూ 1948 అనే అంశం పై నాలుగు సంవత్సరాల పాటు పరిశోధన చేసి,పరిశోధన తాలుకు వివరాలు,చిత్రాలు యూనివర్సిటీలో సమర్పించడం జరిగింది,ఇతను సమర్పించిన విషయ సారాంశం అంతా కూడా యూనివర్సిటీ అధికారులు అప్రూవల్ చేసి గౌరవ డాక్టరేట్ ను ప్రకటించగా,ఇటీవల కాకతీయ యూనివర్సిటీ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవ సన్మాన కార్యక్రమంలో ప్రొపెసర్ తాళ్ళపెల్లి మనోహర్ ఆధ్వర్యంలో సాయి చరణ్ గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజురాబాద్ లో ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు డాక్టర్ సాయి చరణ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమం లో సహచర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని డాక్టర్ సాయి చరణ్ ను అభినందించారు.

# బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**- కౌశిక్ రెడ్డి పై మాల కులస్తులు ఫిర్యాదు చేస్తే కాంగ్రెస్ పార్టీని దూషించడం ఏమిటి..?**

**-బిఆర్ఎస్ నాయకులు నిజా నిజాలు ఏమిటో తెలుసుకొని మాట్లాడాలి.**

**- మాల కులస్తుల పంచాయితీలోకి కాంగ్రెస్ పార్టీని లాగడం సరైనది కాదు**



**హుజురాబాద్/జూలై10(జర్నలిస్ట్ వార్త):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే సహించేది ఉండదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూమాల కులస్తుల ఆరాధ్యుడు మాల కన్నమదాసును అవమానించిన పాడి కౌశిక్ రెడ్డి పై మాల కులస్తులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదని పేర్కొన్నారు. అసత్యాలను ప్రచారం చేయడంలో బిఆర్ఎస్ నాయకులు ముందుంటారని తెలపడానికి ఈ సంఘటన ఉదాహరణ అని తెలిపారు. మాల కులస్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా మాల, మాదిగల మధ్య అల్లర్లు సృష్టించడానికి పాడి కౌశిక్ రెడ్డి ప్రయత్నిస్తూ బిఆర్ఎస్ లో ఉన్నటువంటి మా మాదిగ నాయకులతో మాలకులస్తులపై దుర్భాషలాడించడం ఏమిటని మిడిదొడ్డి రాజు ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి ఆపద వచ్చినా మా మాదిగ నాయకులను, సోదరులను వాడుకోవడం అలవాటైపోయిందని, మరోసారి కాంగ్రెస్ పార్టీపై అబద్ధాలు ప్రచారం చేస్తూ దుర్భాషలాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపర్తి/జులై10(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కేషపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పెందుర్తి శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం మృతురాలి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ములుగురి పున్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి/జులై10(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారుపల్లి రామిరెడ్డి తండ్రి మారుపల్లి గోపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం ఆయన చిత్రపటానికి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి,ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి,తాల్లపల్లి సంతోష్ గౌడ్,భూక్యా జగన్,నాగపూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి




**రాయపర్తి/జులై10(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు బడి బాట పట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సులు కేటాయించాలని బిసి, ఎస్సీ ఎస్టీ అండ్ రాజ్యాధికార సాధన జాక్ బూడిద సునీల్, గారే వెంకటస్వామి అన్నారు.తెలంగాణలో బిసి, ఎస్సీ,ఎస్టీ రైట్స్ %ఌ% రాజ్యాధికార సాధన జాక్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వమే వారికి పాఠశాల వారీగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని తరుణంలో భారీ ధర్నాకు దిగడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు ఏల్పుగొండ గణేష్, గద్దల శ్రీకాంత్, గారే మహేందర్, ఏల్పుగొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కృషి

## కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ రమేష్



**నర్సంపేట/జూలై10( జర్నలిస్ట్ వార్త):** ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ రమేష్ అన్నారు.గురువారం నర్సంపేట పట్టణంలో ఒకటో వార్డు పరిధిలో వర్షాలతోటి గుంతల మయంగా ఉన్న రోడ్లలో బ్రహ్మం వీధి,మార్కండేయ కాలనీలో వర్షాలతో రోడ్లు మొత్తం ధ్వంసం అయినాయి అట్టి రోడ్లలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కంకర డస్ట్ కలిపి బొందలను పూడ్చడం జరిగిందని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్కాస్ రమేష్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రజా సమస్యలు పరమావధిగా మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీ సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు పరిష్కార పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందన్నారు

# పేద వాడి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..

-బాణా సాంచ పేల్చి ఇందిరమ్మ లబ్ధిదారుల సంబరాలు.. -ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



**చెన్నారావుపేట/జూలై10(జర్నలిస్ట్ వార్త):** పేద వాడి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి సంబరాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని అక్కల్ చెడ గ్రామంలో బెడ్ లెవెల్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు తేజవత్ భద్రు బాధవత్ సారమ్మ ఏరుకొండ రజిత లకు మొదటి విడతగా లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ అయిన సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు పల్లె పల్లెన సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.10 ఏళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక గ్రామానికి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలు లేవని ఎన్నికల ముందు దొంగ జీవోలు ఇచ్చి ఇల్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని ఆయన అన్నారు..కేవలం ఓట్ల కోసమే కుల రాజకీయాలు చేసి ఓట్లు దండుకోవాలని చూసిన ఘన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీదని ఎద్దేవా చేశారు..కాంగ్రెస్ పార్టీ కి మాట ఇస్తే మడమ తిప్పకుండా నెరవేర్చిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేసారు.. ఇందిరమ్మ ఇల్లు ఉన్న గ్రామాల్లోనే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని డబుల్ బెడ్రూం ఇల్లు ఉన్న గ్రామాల్లో ఓట్లు అడగాలని హెచ్చరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో 3500 మంజూరు ఐనవని ఆయన అన్నారు..ఇల్లు రాని వారు అదర్యపడొద్దని రానున్న రోజుల్లో అర్హులకు మరిన్ని ఇళ్ళు కేటాయిస్తామని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, ఉప్పర పెల్లి గ్రామ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న, బోనగిరి స్వామి,నాయకులు బాధవత్ వీరు నాయక్, బాధవత్ పెద్ద వీరు,ఇస్లావత్ వీరు, తేజవత్ భద్రు,ప్రధాన కార్యదర్శి బాధవత్ చందర్,వట్టే శ్రీనివాస్ రెడ్డి, లావుడ్యా రాంసింగ్,కిషోర్ కక్కేర్ల,మధు గౌడ్,ఇస్లావత్ వీరు,పడిదం కట్టస్వామి, బోనగిరి నర్సయ్య, ఈర్ల అనూష,శ్రీను,యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య అరవింద్,తేజవత్ శివ షేక్,కయాజ్, ఒంటరి రాజు,బాధవత్ బాలు,బాధవత్ సురేష్,లావుడ్యా స్వామి, ఒంటరి అశోక్,తేజవత్ రాజు, ఇస్లావథ్ కిషన్,రాంచంద్రు, ఈర్ల వీరన్న,లావుడ్యా రమేష్, లావుడ్యా నవీన్,రంజిత్, బోనగిరి రాజు,కుక్కల అనీల్, పడిదం పవన్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ ని కలిసిన సత్తుపల్లి బీజేపీ నేతలు.



**సత్తుపల్లి/జూలై10(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన తుమ్మలపల్లి శ్రీహరి నీ గురువారం సత్తుపల్లి మండల బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి ఒక మొక్క ను ఇచ్చి శాలువా తో సత్కరించి స్వాగతాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు సాలి శివ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు జె. నరేష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ,బీజేపీ జిల్లా కార్యదర్శి రాఘవరావు, టౌన్ అధ్యక్షులు బి.విజయ్, సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరి రావు, సీనియర్ నాయకులు పాల కొల్లు శ్రీనివాసరావు,వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నూతన సీఐ కలసిన జర్నలిస్ట్ వార్త రిపోర్టర్.




**సత్తుపల్లి/జూలై10(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన తుమ్మలపల్లి శ్రీహరి నీ గురువారం సత్తుపల్లి రిపోర్టర్. చీకటి.వసంతరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతాభినందనలు తెలిపారు. రాజనగాని, అందులో ఉన్నా చట్టాలను అనుసరిస్తూ మండల ప్రజలకు సేవలన్నింంచాలని కోరారు. సమాజంలో పోలీస్ బాధ్యతలు కోప్పవని ఆపదలో మీ నేస్తం నాలాగా విధులు నిర్వహింస్తున్నా ఏకైక వ్యవస్థా పోలీస్ వ్యవస్తే నానిని కొనియాడారు. సి ఐ శ్రీహరి ని కలువడం సంతోషం గా ఉందన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత.

చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం మరో డ్రగ్ కంటే ప్రమాదం. 18 ఏళ్లలోపు పిల్లలు వాహనాలు నడిపే తల్లి దండ్రులు జైలుకే.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే.









**వేలేరు/జులై10(జర్నలిస్ట్ వార్త):**బాల్యవివాహాల నిర్మూల అందరి బాధ్యత అని హనుమకొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు, గురువారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు, 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టపరమైన నేరమని అందుకు సహకరించిన ప్రతిఒక్కరూ చట్టప్రకారం శిక్షార్హులేనని అన్నారు. బాల్యవివాహాలు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా జరుగుతున్నాయనేది పూర్తి సమాచారం అంగన్ 'వాడి సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఉటుంది కనుక మీరు తక్షణమే సఖి సెంటర్ కు 181, 1930 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలి లేదా అందుబాటులోని పోలీస్ స్టేషన్లో సమాచారం అందించడం వలన బాల్యవివాహాలను అడ్డుకోవడం జరుగుతోందని అలాగే మీకమ్యూనిటీలలోని కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, యువకులు బాల్య వివాహాలపై కలిగే అనర్దాలపై అవగాహన సదస్సులను నిర్వహించుకోవాలని అన్నారు. బాల్యవివాహాలు చేసుకునే వారియొక్క వయసు దృవీకరణకు సంయిందించి ఆధార్ కార్డు లేదా, పాఠశాల స్టడీ సర్టిఫికెట్ ను వరిగణలోకి తీసుకోవాలని సూచించారు. 18 ఏళ్లలోపు వయసు పిల్లలు వాహనాలు నడపకుండా, డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని. ప్రస్తుత పరిస్థితులలో చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం మరోడ్రగ్ కంటే ప్రమాందగా మారిందని వీరు సోషల్ మీడియా రొంపిలో పడి అనేక మంది నష్టపోవడమే కాకుండా క్షనీకావేశంలో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు, అనాథలు, ఎస్సి, ఎస్టి లకు సంబందించిన వారు ఆర్థికంగా లేనివారికి సఖీ కేంద్రాల ద్వారా విద్యను అందించడంకోసం కస్తూర్బాగాంధీ బాలికల విధ్యాలయాలు, గురకుల పాఠశాలలలో విధ్యను అందించడం జరుగుతోందని ఎవ్వరైనా నేరారోపణతో జైలు జీవితాలను అనుభవిస్తున్నవారికి సీనియర్ సిటిజన్ వారికి ఆర్థిక లావాదివేలలో కానీ ఆస్తి తగాదాలోకాని కోర్టుల నుండి న్యాయపరమైన సలహాలు అందించడం జరుగుతుంది, బాల్యవివాహాలను అరికట్టడమే కాకుండా 18 సంవత్సరాలలోపు పిల్లలకు సెల్ వాడకం వలన కలిగే నష్టాలపై వివరిస్తూ ప్రతిజ్ఞ చేశారు అనంతరం గ్రామపంచాయితీ సమీపంలో వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా మొక్కను నాటారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న, ఎంఆర్ కోమి, ఎంఇఒ చంద్రమౌళి, సఖిసెంటర్ నిర్వహకులు హైమావతి, జిల్లా మహిళా అధికారి జయంతి, సిడిపిఒ విశ్వజ, ఎసిఎం జయసుధ ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ, హెచ్ఎం జ్ఞానేశ్వర్,ఎసై సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవిమార్,అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి కళా జాత

**పర్వతగిరి/జూలై10(జర్నలిస్ట్ వార్త):** ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా గురువారం పర్వతగిరీ, చింత నెక్కొండ గ్రామాలలో కళాజాత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి హాజరైనారు. గత సంవత్సర నుండి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో సాధించిన ప్రగతిని సభ్యులకు వివరించారు . అందులో భాగంగా బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ పౌల్ట్రీ మదర్ యూనిట్, డైరీ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ప్రతి మండలానికి ఒక ఎలక్ట్రికల్ బస్సు, గోదాములు, సోలార్ పవర్ యూనిట్స్, లోన్ బీమా, ప్రమాద బీమా, వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్, పాఠశాల మరమ్మత్తులు, మొదలగు కార్యక్రమాలను మహిళా సంఘాల సభ్యుల చేత నిర్వహించడం జరుగుతుంది. తద్వారా పై కార్యక్రమాల ద్వారా వచ్చిన ఆదాయాలతో ఆర్థిక అభివృద్ధి చెంది కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో పై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని ఏపిఎం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, సరిత కళాజాత సభ్యులు గణేష్, వెంకటేశ్వర్లు, మరియు వారి కళాబృందం సీసీలు సుధాకర్, రవీందర్ రాజు, కాంతయ్య వివో ఏలు రాజయ్య, రమాదేవి, నరసింహులు, ఉమా, నర్మద, కరుణ పాల్గొన్నారు.

# గురువు లని సన్మానం చేసినా బీజేపీ నేతలు




**సత్తుపల్లి/జూలై10(జర్నలిస్ట్ వార్త):**
గురు పౌర్ణమి సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నేతృత్వంలో సత్తుపల్లి లోని రెజర్ల గ్రామంలో గురువారం గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ స్కూల్ ఎస్సీ కాలనీ రెజర్ల ఉపాధ్యాయులు మేడా ఏడుకొండలు కు చిరు సత్కారం చారు. అనంతరం మండల అధ్యక్షుల సాలి శివ మాట్లాడుతూ గురువు అంటే చీకటిలో నుంచి వెలుగును నింపేవారు. గురువు అంటే ఒక మార్గం. తల్లి తండ్రి కంటే ముందు స్థానం గురువు స్థానం అని కొనియాడారు.సమాజాన్ని మంచి నడవడికగా తీర్చి దిద్దాలంటే గురువే ముఖ్యం అని. తల్లిదండ్రి దగ్గర ఉండేది కొంత సమయం అదే గురువు దగ్గర ఎక్కువ సమయం మనం విద్యాబ్యాసం చేయవలసి వస్తుంది అని గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. సమాజంలో మంచి పౌరుడిగా ఎదగాలన్న గురువే ప్రధానం అని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గురువు లను గుర్తించి ప్రోత్సహించడం మంచి పని అని నాకు ఈ సత్కారం చేసినందుకు మీ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ గురు పూజోత్సవ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్,మరియు బీజేపీ నేతలు పాల్గొనడం జరిగినది.

# గ్యాస్ వినియోగం పై అవగాహనా ...

-డాక్టర్ మట్టా దయానంద్.





**సత్తుపల్లి/జూలై10(జర్నలిస్టు వార్త):**
గ్యాస్ వినియోగం పై ప్రతి ఒక్కరికి అవగాహనా ఉండాలని డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. గురువారం సత్తుపల్లి మిస్టు ఇంజనీరింగ్ కాలేజీ లో సత్తుపల్లి శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాస్ వినియోగం పై అవగాహనా కార్యక్రమం లో పాల్గోని, గ్యాస్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో మి స్ట్ కాలేజీ లో నిర్వహించిన క్విజ్ పోటిల్లో గెలుపొందిన స్టూడెంట్స్ కు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో మిస్ట్ కాలేజీ ప్రిన్సిపాల్, గ్యాస్ సత్యనారాయణ, కోటగిరి సుధాకర్, గుండు ఉమా, మీస్ట్ కాలేజీ లెక్చరర్స్, కాలేజీ స్టూడెంట్స్,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే.



**,బయ్యారం/జులై10(జర్నలిస్ట్ వార్త):**ఉద్యాన,పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో గొల్లగూడెం గ్రామం వద్ద మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ గాదుల కేతమల్లు,ఎస్ఐ తిరుపతి,మాజీ సర్పంచ్ రాజు,వ్యవసాయ అధికారి రాంజీ,ఏఈఓ అఖిల్,ఆయిల్ ఫిల్డ్ మానిటరింగ్ ఆఫీసర్ కర్నాకర్ ఫినాలెక్స్ ఎఫ్ఓ కోడి అరుణ్ ,ప్రజా ప్రతినిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ఆయిల్ పామ్ పంట లాభాల గురించి, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు.

## చీకటిలో నుంచి వెలుగును నింపేవారు గురువులు



**తల్లాడ/జులై10(జర్నలిస్ట్ వార్త):** చీకటిలో నుంచి వెలుగును నింపేవారు గురువులని జనతా పార్టీ నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు . సీనియర్ నాయకులు రాయల రమేష్ చౌదరి,లు అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నేతృత్వంలో తల్లాడ మండల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు సీనియర్ ఉపాధ్యాయురాలు రమాదేవి కి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమాదేవి గురువుల పట్ల తమకున్న ఔదార్యాన్ని చాలా చక్కగా వివరించారు. గురువు అంటే దిక్సూచి గురువు అంటే చీకటిలో నుంచి వెలుగును నింపేవారు. గురువు అంటే ఒక మార్గం. గురువు అంటే ఒక ప్రోత్సాహం. తల్లి తండ్రి కంటే ముందు స్థానం గురువు స్థానం అని కొనియాడారు.సమాజాన్ని మంచి నడవడికగా తీర్చి దిద్దాలంటే గురువే ముఖ్యం అని. తల్లిదండ్రి దగ్గర ఉండేది కొంత సమయం అదే గురువు దగ్గర ఎక్కువ సమయం మనం విద్యాభ్యాసం చేయవలసి వస్తుంది అని గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. సమాజంలో మంచి పౌరుడిగా విద్యావేత్తగా ఎదగాలన్న గురువే ప్రధానం అని కొనియాడారు. నాకు ఈ సత్కారం చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ యుద్ధనపూడి శ్రీనివాసరావు .మండల ప్రధాన కార్యదర్శులు పెరిక కిరణ్ రమేష్. మండల మహిళా ఉపాధ్యక్షురాలు నన్నపనేని శారద . కార్యదర్శులు తమ్మిశెట్టి కృష్ణ చల్లా నరేష్ . నాయకులు కటికి నరసింహారావు. కొత్త సత్యనారాయణ రెడ్డి తలప రెడ్డి బసిరెడ్డి ఈఈ యొక్క గురు పూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కోశాధికారి గా శశి కిరణ్ ఎన్నిక



**ఖమ్మం బ్యూరో/ జూలై10(జర్నలిస్ట్ వార్త ):** ఖమ్మం జిల్లా పి డి యస్ యూ నూతన జిల్లా కోశాధికారిగా శశికిరణ్ ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు గా పి డి యస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ప్రకటించారు. పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగిన సందర్భంగా జిల్లా నలుమూలల నుండి హాజరైన విద్యార్థి ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కోశాధికారి శశి కిరణ్ లు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్త వ్యస్తవ్యస్తంగా మారిపోయిందని రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి నడుస్తున్న పాఠశాలలు కొనసాగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించలేకపోతుందని అంతేకాకుండా మరుగుదొడ్లు, మంచినీటి సమస్య ఉన్నా ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతుంటే ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా డొనేషన్ లు తీసుకుంటూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గురుకులాలను ఏర్పాటు చేసి గురుకులాల లో విద్యార్థులుఎదుర్కొనే సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను నేటిక పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ మొదటి వర్ధంతి






**ధర్మసాగర్/జులై10(జర్నలిస్ట్ వార్త):** జిల్లా వరంగల్ తూర్పు మండలంలోని లెనిన్ నగర్ 15వ డివిజన్లో మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొట్టే ప్రవీణ్ తండ్రి బాబు మొదటి వర్ధంతి గురువారం జరిగింది. వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు 15వ డివిజన్ ప్రజలు పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొట్టే ప్రవీణ్ మాట్లాడుతూ నా తండ్రి కొట్టే బాబు మరణించి సంవత్సర సందర్భంగా నివాళులర్పించిన రాజకీయ పార్టీల నాయకులకు 15వ డివిజన్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని , తీత్రీ తండా గ్రామ ప్రజలు ఆందోళన

### బాలాజీ పేట లోఎమ్మెల్యే పర్యటన ను అడ్డగించిన స్థానికులు



**బయ్యారం/జులై10(జర్నలిస్ట్ వార్త):** మండలంలో వాళ్ళ అభివృద్ధి పనులకు గాను ప్రజా పాలనలో భాగంగా ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మండలంలో పర్యటనలో భాగంగా గురువారం బాలాజీ పేట గ్రామంలో తీత్రీ తండా, గ్రామ ప్రజలు, మా గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని, అర్హులైన వారు ఉన్నా కానీ ,పక్షపాత ధోరణి ఎందుకు చూపించారని,అర్హులైన వారు ఇల్లు లేని నిరుపేదలకు ఎందుకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, ఎమ్మెల్యే,మండల నాయకుల ఎదుట స్థానికులు ఆందోళన , ఘెరావ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్ ఐ తిరుపతి తమ సిబ్బంది తో ఆందోళనకారులను సముదాయించి అక్కడ నుండి పంపించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు ,ఎంపీడీవో విజయలక్ష్మి,సిఐ రవికుమార్ ,ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ సిబ్బంది. నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి మాజీ వార్డ్ నెంబర్ వెంకటేశ్వర్లు మృతి

# టిడిపిపార్టీ కి తీరనిలోటు

### వెంకటేశ్వర్లుకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన, వాసిరెడ్డి రామనాథం





**తల్లాడ/జులై10(జర్నలిస్ట్ వార్త)** వెంకటేశ్వర్లు మృతి టిడిపిపార్టీ కి తీరనిలోటు అని వాసిరెడ్డి రామనాథం అన్నారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో- తెలుగుదేశం పార్టీ నాయకుడు నారపోగు వెంకటేశ్వర్లు,ఇటీవల మరణించగా గురువారం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తేలియాపరిచి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, , సామినేని రామ్ అప్పారావు, వెంకటేశ్వర్లు, కుమారులు నారపోగు ప్రభాకర్, నారపోగు యాకోబు.ముఖ్య నాయకులు టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, ధూపాటి భద్రరాజు, కొమ్మినేని సత్యనారాయణ, రాయల లక్ష్మయ్య, స్వచ్ఛత సంస్థ చైర్మన్ రేగళ్ల ఎర్ర శ్రీనివాసరావు, అల్లి బాబు, నారపోగు రమేష్ బాబు నార పోగు ప్రసాద్ బాబు, ప్రభాకరు ,నాగేశ్వరరావు ,జక్కంపూడి అభిమానులు కుటుంబాన్ని పరామర్శించారు

## కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాల్సిందే..!

### లేదంటే ఆందోళనలు తప్పవు. -బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి



**హుజురాబాద్/జులై10(జర్నలిస్ట్ వార్త):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాలని, తద నంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు దాటిందని పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేసారు. గురువారం హుజురాబాద్లో ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. నాడు ఎన్నికల సందర్భంగా పంటల బీమా అమలు చేస్తాం.. అందులో రైతుల వాటా కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఊదరగొట్టి.. నేడు రెండు సీజన్లు గడిచినా పంటల బీమా ఊసే కాంగ్రెస్ సర్కార్ ఎత్తడం లేదన్నారు. అటు అకాల వర్షాలకు నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వక, ఇటు పంటల బీమా పైసలు రాక రైతన్నను అరిగోస పెడుతున్న రైతు ద్రోహి రేవంత్! అని ఆమె ఆరోపించారు.

కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చేసారని, నిరుపేద, మధ్యతరగతి జనం కోసం, రైతుల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల పాఠశాలలు, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, కాకతీయ వంటి ఎన్నో పథకాలు అమలు చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు అర్థం కావడం లేదని, సంక్షేమ పథకాల అమలు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రం దివాళా తీసిందని, అప్పు పుట్టడం లేదని, తాము ఏమి చేయలేమని కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, రాష్ట్ర ప్రజల మానసిక స్థైర్యాన్ని, రాష్ట్ర విశ్వసనీయతను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు. దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధోగతిపాలు చేస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని తాము ఎన్నడూ చూడలేదని ప్రజలు చెప్తున్నారని ప్రభావతి రెడ్డి అన్నారు. ఏడాది కాలం కాకముందే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ నేతలను ప్రతినిత్యం విమర్శించడం మానుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని ఆమె సవాల్ చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసి కార్పొరేషన్ పదవులను మహిళలకు కట్టబెట్టాలన్నారు. ఇప్పటికైనా మహిళలకు మంత్రిమండలిలో, కార్పొరేట్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభావతి రెడ్డి సూచించారు.

# చదువు పేదరికనికి అడ్డుకకూడదు

### మహా ఆది సేవా సంస్థ వ్యవస్థాపకులు సీనపల్లి కొమురయ్య



**వర్ధన్నపేట/జులై10(జర్నలిస్ట్స్ వార్త):** చదువు పేదరికనికి అడ్డుకకూడదని మహా ఆది సేవా సంస్థ వ్యవస్థాపకులు సీనపల్లి కొమురయ్య, డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం నల్లబెల్లికి చెందిన ఒక నిరుపేద ఐఐటి విద్యార్థి సింధుజకు ఆర్థిక చేయూత అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీకటి హృదయాల్లో వెలుగులు నింపిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. జ్ఞానం ఎవరి సొత్తు కాదని, ఎవరి జీవితాన్ని వారే సన్మార్గంలో నడిచే విధంగా చేసుకోవాలన్నారు. చదువుకోవడానికి పేదరికం అడ్డు కాకూడదనే మహా ఆది సేవా సంస్థ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. మా సంస్థ ద్వారా అనేకమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకు పోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. నిరుపేద విద్యార్థులకు మా సంస్థ అనేక సహాయ సహకారాలు అందిస్తుందని, అందులో భాగంగానే వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన సింధుజ కుటుంబాని సందర్శించి శాలువాలతో సన్మానించి రూ, 20000 లను ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. .ఈ కార్యక్రమం ల్లో సీనపెల్లి హరీష్, దామెర ప్రశాంత్, తాటికాయల ఆనందం, సామెల్ వార్డ్ మెంబర్ ఎల్లయ్య సమ్మయ్య యాకయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల

# సమావేశాన్ని విజయవంతం చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య



**వర్ధన్నపేట/జులై10(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 20వ తేదీన వర్ధన్నపేటలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన వర్ధన్నపేటలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల అంబేద్కర్ వాదులు విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం ల్లో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్ పాల్గొన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిలి భాస్కర్, జనగాం చంద్రమౌళి, కొండేటి మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.